# Meeting between External Affairs Minister and Foreign Minister of Portugal

October 14, 2020

# విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి మరియు పోర్చుగల్ విదేశాంగ మంత్రి మధ్య సమావేశం

అక్టోబర్ 14, 2020

పోర్చుగీస్ విదేశాంగ మంత్రి శ్రీ అగస్టో శాంటోస్ సిల్వాతో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. ఎస్. జైశంకర్ 14 అక్టోబర్ 2020న వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. కోవిడ్-19 మహమ్మారి సందర్భంగా ఇరు దేశాల మధ్య విస్తృత సహకారం అలాగే కోవిడ్ తదనంతర పరిస్థితుల్లో సహకారానికి గల అవకాశాలు సహా ద్వైపాక్షిక సంబంధాలపై సమగ్ర సమీక్షను ఉభయ నేతలు నిర్వహించారు. తరచూ అత్యున్నత స్థాయి పర్యటనల ద్వారా గత కొన్నేళ్లుగా ద్వైపాక్షిక సంబంధాల్లో నెలకొన్న మరోగతిని ఇరు మంత్రులు కొనియాడారు. వలసలు మరియు రవాణా భాగస్వామ్యం, రక్షణ సహకారం, అలాగే ఆర్థిక సంబంధాలను పటిష్టం చేసుకోవడం వంటి కొత్త రంగాల్లో సహకారంతో పాటు ఉభయ దేశాల మధ్య సంబంధాల్లో ప్రగతిని కొనసాగించాలని వారు అంగీకరించారు. భారత్-ఈయూ మధ్య సంబంధాలను కూడా నేతలు చర్చించారు అలాగే 2021లో పోర్చుగల్ అధ్యక్షతన జరగనున్న తదుపరి భారత్-ఈయూ27 నేతల సమావేశం కోసం సన్నిహితంగా కృషి చేయాలని వారు అంగీకరించారు. ఈ సమావేశం కోసం ప్రధాని మోదీకి పోర్చుగల్ ప్రధాన మంత్రి ఆంటోనియో కోస్టా ఇప్పటికే ఆహ్వానాన్ని పంపారు. సంస్కరణలతో కూడిన బహుళపక్ష ప్రపంచానికి కట్టుబడి ఉన్నట్లు వారు పునరుద్ఘాటించారు. అలాగే ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలు, మరీ ముఖ్యంగా 2021 నుంచి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ ప్రాతినిధ్యానికి సంబంధించి సన్నిహితంగా మరియు సహకారాత్మకంగా మెలగాలని వారు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 14, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.